జగిత్యాల: ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత, తదితరులు

జగిత్యాల: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు పక్కన ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత, తదితరులు

మల్యాల: మండల కేంద్రంలో తహసీల్దార్ మునీందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు

హోరెత్తిన నిరసనలు

- జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, మల్యాలలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు ధర్నా
- ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షలు పంటరుణ మాఫీ చేయాలని డిమాండ్

రైతులందరికీ ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల పంట రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి పట్టణాలతో పాటు మల్యాలలో ధర్నా చేపట్టారు.

జగిత్యాల/జగిత్యాలరూరల్, ఆగస్టు 22: అన్నదాతలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గురువారం ఆయన ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని మండిపడ్డారు. ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాకు నిధులు విడుదల చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ కోసం బడ్జెట్‌లో రూ. 38 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిందన్నారు. కానీ, రూ. 23 వేల కోట్లు కేటాయించి అందులో రూ. 17 వేల కోట్లతో రుణమాఫీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పంట రుణ మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్ రావు మాట్లాడుతూ, రుణమాఫీతో పాటు రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అంతకు ముందు జగిత్యాలలోని బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పంట రుణ మాఫీ చేయాలని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక-ప్రవీణ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, రాయికల్ మాజీ ఎంపీపీ సంధ్యారాణి-సురేందర్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, ప్రసాద్, తేలు రాజు, వొళ్లెం మల్లేశం, అల్లాల ఆనంద్ రావు, మజాహీర్ రిజ్వాన్, షఫీ, ప్రతాప్, భగవాన్, సన్నిత్ రావు, ప్రణయ్, భరత్, తుమ్మ గంగాధర్, లక్ష్మణ్ రావు, పడిగెల గంగారెడ్డి, తురగ శ్రీధర్ రెడ్డి, పిన్నమశెట్టి సదానందం, కల్లూరి హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

మల్యాలలో...

మల్యాల, ఆగస్టు 22: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా పంట రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని తహసీల్దార్ మునీందర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, సహకార సంఘం అధ్యక్షుడు బోయినిపల్లి మధుసూదన్‌రావు, నాయకులు రాంమోహన్‌రావు, తిరుపతిరెడ్డి, రవివర్మ, భూపతిరెడ్డి, కొంక నర్సయ్య, జోగినిపల్లి శ్రీనివాస్‌గౌడ్, అల్లూరి అనిల్‌రెడ్డి, గడ్డం రాజేశం, త్రినాథ్, జున్ను సురేందర్, బద్ధం రాంచంద్రారెడ్డి, అన్నపు తిరుపతి, అజహరొద్దీన్, రవి, భూపతి, అశోక్, మల్లయ్య గౌడ్, లక్ష్మణ్, సంజీవ్, నరసింహారెడ్డి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలో రైతు ధర్నాకు ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

కోరుట్ల పట్టణంలో..

కోరుట్ల, ఆగస్టు 22: పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల నేతృత్వంలో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కల్లూరు రోడ్డు మీదుగా ర్యాలీగా వచ్చి అంబేద్కర్ చౌక్‌లో జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం రైతు ధర్నా వేదిక వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాల కోరు అని, మోసపూరిత మాటల్లో ఆరితేరాడని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తొమ్మిది నెలల పాలనలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. మోసపూరిత హామీలతో సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పొట్టగొట్టాడన్నారు. సీఎం మాటలు నమ్మి రైతులు బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేడన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటి వరకు 30 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతు ఆత్మహత్యలు లేవని, తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో సీఎం, మంత్రుల మధ్య అసలు సయోధ్య లేదని, మనిషికో మాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీ ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ నాయకులు సాకులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, పంట పెట్టుబడి సాయం అందించాలని, ధాన్యానికి బోనస్ చెల్లించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ధర్మపురి పట్టణంలో..

ధర్మపురి, ఆగస్టు 22: ధర్మపురిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల మాట్లాడుతూ, ఆగస్టు 15 వరకు ఏకకాలంలో రూ. రెండు లక్షలు పంట రుణ మాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి అన్ని దేవుళ్లపై ఒట్టేసి చెప్పి రైతులను దగా చేశాడని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు

రాయికల్, ఆగస్టు 22: పట్టణంలోని అంగడిబజార్ నుంచి ఇటిక్యాల రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. రోడ్డును ఆక్రమించి కొందరు వ్యాపారాలు నిర్వహించడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. టీపీవో ప్రవీణ్‌కుమార్, మేనేజర్ వెంకట్, మున్సిపల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గల్ఫ్‌లో ఆత్మకూర్‌వాసి మృతి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 22: మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన అల్లె రామస్వామి(47) సౌదీ అరేబియాలో ఈనెల 17న గుండెపోటుతో మృతి చెందాడు. రామస్వామికి భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. సౌదీ నుంచి మృతదేహం త్వరగా వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

'డబుల్' ఇండ్లల్లో వసతులు కల్పించాలి

జగిత్యాల, ఆగస్టు 22: డబుల్ బెడ్రూం ఇండ్లల్లో వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలో, నూకపల్లిలో నిర్మించిన 4520 ఇండ్లల్లో మిగిలిన వాటికి లబ్ధిదారుల ఎంపికకు గురువారం ఆయన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లు, తాగునీరు, విద్యుత్, తదితర పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇండ్లకు వచ్చిన దరఖాస్తులను నిష్పక్షపాతంగా పరిశీలించి లబ్ధిదారులను రెండు నెలల్లో ఎంపిక చేయాలని రెవెన్యూ, హౌసింగ్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాలలో నిర్మించిన సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలోకి తీసుకరావాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో మధుసూదన్, రహమాన్, శేఖర్ రెడ్డి, సంపత్ రావు, ఈఈలు రాజేశ్వర్, మిళింద్, జలేందర్, డిప్యూటీ ఈఈలు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్ వరందన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

కొడిమ్యాల, ఆగస్టు 22: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పూడూర్ పంచాయతీ కార్యదర్శి వల్లాల వెంకటేశ్వర్లు కోరారు. నూతనంగా వచ్చిన ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 'నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

'గురుకులం'లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నం

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 22: పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని గురుకులాల రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్ పేర్కొన్నారు. గురుకులంలో పరిస్థితిని తెలుసుకునేందుకు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం పాఠశాలకు వచ్చారు. అక్కడే ఉన్న డిప్యూటీ సెక్రటరీ వారితో సమావేశమై గురుకులంలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఆవరణలో హైమాస్ట్ లైట్లు బిగించామని, 50 డబుల్‌కాట్ బెడ్లు వచ్చాయని, పాతవి 40 ఉండగా, మరో వంద వస్తాయని పేర్కొన్నారు. అలాగే, పరిసరాల్లోని చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. నూతన భవనంలో విద్యుత్ సౌకర్యం కల్పించామని, మూత్రశాలలు, మరుగుదొడ్ల పనులు కొనసాగుతున్నాయని వివరించారు. తల్లిదండ్రులు భయపడకుండా విద్యార్థులను పాఠశాలకు పంపించాలని కోరారు. కాగా, తల్లిదండ్రులు మాట్లాడుతూ, సీసీ కెమెరాలు అమర్చి, ప్రహరీకి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విజ్ఞప్తి చేశారు. మృతి చెందిన విద్యార్థుల పోస్టుమార్టం నివేదికను బయటపెట్టాలని, అప్పుడే తమకు నమ్మకం కలుగుతుందని తల్లిదండ్రులు స్పష్టం చేశారు. ఇక్కడ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 22: సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సునీల్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య సూచించారు. జగ్గసాగర్ పీహెచ్‌సీని గురువారం వారు సందర్శించారు. అనంతరం జగ్గసాగర్, వెల్లుల్ల గ్రామాల్లో పర్యటించారు. దోమల లార్వాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. వారి వెంట ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఏఎన్ఎంలు, తదితరులున్నారు.

పాత సామగ్రిని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

నకిలీ గల్ఫ్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు

మాట్లాడుతున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 22: విదేశాల్లో ఉద్యోగాలు, ఉపాధి కోసం వెళ్లే వారు నకిలీ ఏజెన్సీ, ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. స్థానిక సుమంగళి గార్డెన్‌లో పోలీసులు, ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ (హైదరాబాద్), మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో గల్ఫ్ మోసాల నివారణ, పాటించాల్సిన నియమాలపై యువతకు, బాధితులకు, ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గల్ఫ్ ఏజెన్సీలు, ఏజెంట్లు ఇమిగ్రేషన్ యాక్ట్ 1983 నిబంధనలకు లోబడి పని చేయాలని సూచించారు. ఏజెన్సీలు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీల వివరాలు, జీతభత్యాలు, ఇతర సమాచారం అభ్యర్థులకు సరిగ్గా తెలపాలని సూచించారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే యువకులు ప్రభుత్వ లైసెన్స్ గల ఏజెన్సీల ద్వారా మాత్రమే వీసాను పొందాలన్నారు. అత్యవసర సమయంలో హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1800113090 లేదా 7428321144 వాట్సాప్ ద్వారా సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు మాట్లాడుతూ, ఇమిగ్రేషన్ యాక్ట్ నియమ నిబంధనల గురించి వివరించారు. గల్ఫ్ ఏజెన్సీలు, ఏజెంట్లు, యువకులు, బాధితుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు రఘుచందర్, ఉమామహేశ్వర రావు, రంగారెడ్డి, రవి కుమార్, ఆర్ కృష్ణకుమార్, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి డిపోతో రీజియన్‌కు మంచి గుర్తింపు

మెట్‌పల్లి డిపో మేనేజర్, సిబ్బందితో ఆర్ఎం సుచరిత

మెట్‌పల్లి, ఆగస్టు 22: రాఖీ పౌర్ణమి చాలెంజ్‌ను పూర్తి చేసి కరీంనగర్ రీజియన్‌కు మంచి పేరు తేవడంలో మెట్‌పల్లి డిపో కీలకంగా పని చేసిందని ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎం సుచరిత పేర్కొన్నారు. మెట్‌పల్లి ఆర్టీసీ డిపోను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్యసాధనలో అంకిత భావంతో విధులు నిర్వర్తించిన డిపోలోని అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగులను ఆర్ఎం అభినందించారు. ఉద్యోగులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఆర్టీసీని లాభాలబాటలో నిలపాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతిరెడ్డి, మెట్‌పల్లి డిపో మేనేజర్ దేవరాజు, వివిధ విభాగాల అధికారులు ఆగయ్య, నాగన్న, శ్రీనివాస్, పవన్, శేఖర్, నగేశ్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కోరుట్ల రూరల్, ఆగస్టు 22: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని ఎంపీడీవో రామకృష్ణ కోరారు. అయిలాపూర్ గ్రామంలో గురువారం 'నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటి కంచెలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్, ఏపీవో మమత, అంగన్‌వాడీ టీచర్లు, వీవోలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాల, ఆగస్టు 22: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, ఈజీఎస్ ఈసీ మనోజ్, ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఎల్ఎంకు సన్మానం

మేడిపల్లి, ఆగస్టు 22: భీమారం మండలం కమ్మరిపేట గ్రామ జూనియర్ లైన్‌మెన్ కొత్తూరి సురేశ్ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా ఉద్యోగోన్నతి పొందారు. కాగా, గురువారం గ్రామ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సురేశ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్టల లక్ష్మి-రాజరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అడవాల గంగారెడ్డి, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు చుక్క తిరుపతి, నాయకులు గోనెల రవి, అడువాల రాజిరెడ్డి, మల్లేశం, పుప్పాల పెద్ద భూమయ్య, గంగారెడ్డి, తుక్కయ్య, తోట రెడ్డి, జవ్వాజి నరేశ్, గంగారాం, బర్కం రాహుల్, మున్నూరుకాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేత

కోరుట్ల రూరల్, ఆగస్టు 22: పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన నిరుపేద పొందుర్తి మధు-మాధవి దంపతుల కూతురు సాయి అక్షిత వివాహం నిశ్చయం కాగా, మండలంలోని మోహన్ రావుపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ మాడిశెట్టి ప్రభాకర్ దంపతులు పుస్తె మట్టెలతో పాటు పట్టుచీరను గురువారం అందజేశారు. ప్రభాకర్ ఇప్పటివరకు 73 మంది నిరుపేద యువతుల వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు.

ఏవోను కలిసిన సీఈవోలు

మేడిపల్లి, ఆగస్టు 22: మండల ఏవోగా బాధ్యతలు స్వీకరించిన షాహిద్ అలీని గురువారం సింగిల్‌విండో సీఈవోలు, ఎరువుల దుకాణాల నిర్వాహకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో సీఈవోలు బొందయ్య, తుర్తి గోపి, ఎరువుల దుకాణాల నిర్వాహకులు అఖిల్, రాంరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

ఏఈవోల బదిలీ

కథలాపూర్, ఆగస్టు 22: మండలంలోని కథలాపూర్ ఏఈవో వినీత, భూషణరావుపేట ఏఈవో ఎండీ ఫమీనా, బొమ్మెన ఏఈవో వైష్ణవి బదిలీ అయ్యారు. వారి స్థానాల్లో గురువారం సంధ్యారాణి, హరీశ్, మౌనిక విధుల్లో చేరారు.

ఘనంగా తీజ్ వేడుకలు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 22: మండలంలోని అల్లూరి సీతారామరాజు(ఏఎస్సార్) తండాలో గిరిజనులు తీజ్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తండాలోని యువతులు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు వెదురుబుట్టల్లో గోధుమనారు పెంచారు. గురువారం సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి గోధుమ నారు బుట్టలను నెత్తిన పెట్టుకొని ఆటపాటలు, సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలను వద్దకు తీసుకెళ్లారు. అనంతరం నారును అందులో నిమజ్జనం చేశారు.

బ్యాంక్ సేవలపై అవగాహన

కొడిమ్యాల, ఆగస్టు 22: విద్యార్థులు బ్యాంక్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ సూచించారు. మండలంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ లావణ్య, అధ్యాపకులు సత్యానందం, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్ల, ఆగస్టు 22: హైదరాబాద్‌లో ఈనెల 25న నిర్వహించే రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను పట్టణంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆవిష్కరించారు. సదస్సుకు న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు దేవరాజు గౌడ్, రాజారాం, నర్సయ్య, ఫసియొద్దీన్, రామకృష్ణ, లక్ష్మి, సుమలత, ఆంజనేయులు, నరహరి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

28 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

సారంగాపూర్, ఆగస్టు 22: అర్పపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో ఈనెల 28, 30, సెప్టెంబర్ 2న అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికలకు మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సారంగాపూర్ మండల స్కూల్ కన్వీనర్ రవీందర్ సెల్ నంబర్ 98484 39349లో సంప్రదించాలని సూచించారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

సారంగాపూర్, ఆగస్టు 22: పెంబట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాంపర్తి లింగన్న తమ్ముడు గంగారాం ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబసభ్యులను గురువారం ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించారు. అనంతరం పెంబట్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట నాయకులు ముప్పాల రాంచందర్ రావు, రాజు, రవి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

జగిత్యాల టౌన్, ఆగస్టు 22: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటలను గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (జగిత్యాల), జిల్లా ఏరువాక కేంద్రం (కరీంనగర్) ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు. పత్తిలో ఆకుమచ్చ తెగులు, పిండినల్లి, రసం పీల్చే పురుగుల ఉధృతి ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ గొన్యనాయక్, డాక్టర్ బలరాం, డాక్టర్